


# గోరక్ష సంహిత శ్లోకం ౧౪ & ౧౫

**చతుర్దళం స్యాదాదారం స్వాదిష్టానంచ షట్ దళమ్!**

**నాభౌ దశ దళం పద్మం, సూర్యసంఖ్యాదళం హృదిః!!**

**కంఠేస్యాత్ షోడషదళం భ్రూమధ్యే ద్విదళం తథా!**

**సహస్రదళ మాఖ్యాతం బ్రహ్మరంధ్రే మహాపథే!!**

నాలుగు దళముల మూలాదారము , ఆరు దళముల స్వాదిష్టానము, నాభి స్థానమున పది దళములు, హృదయస్థానమున పన్నెండు దళములు, కంఠస్థానమున పదహారు దళములు భ్రూమధ్యమున రెండు దళములు, బ్రహ్మరంధ్రము పై వెయి దళములు కలిగిన పద్మములు మహాపథం లో ప్రతిష్టితమై వుంటాయి.

నాలుగు కాళ్ళు స్థిరత్వం ను సూచిస్తాయి, ధర్మం విడక చరించటానికి ఈ పద్మము ఆధారము. ఆరు దళముల పద్మం ఆరు ఋతువుల సమతుల్యాన్ని పాటిస్తూ జీవనం సాగించటానికి, అదుపు తప్పితే అరిషడ్వర్గాల (కామ, క్రోద, లోభ, మోహ, మద, మాత్సర్యములు) బారినపడి అధోగతి పాలవుతాము. పది దిక్కులకు వ్యాపించె అగ్ని తత్వానికి ఆదారం నాభి స్థానం లో వుండే మణిపూరక పద్మం. సవ్య మార్గంలో వుంటె సమస్త కల్మషాలను తొలగిస్తుంది, లేకుంటే అస్తిత్వానికే ప్రమాదం. సూర్యుడు ఆత్మకారకుడు, ద్వాదశ ఆదిత్యులకు ప్రతీకగా పన్నెండు దళములు కలిగిన పద్మము హృదయ స్థానములో స్థితమైవుంటుంది. కంఠస్థానము లో పదహారు దళముల పద్మము, ఇది ఆకాశతత్వం. తన్మాత్ర నాదం, ౧౬ అచ్చులే పదహారు దళాలు (అచ్చులనే ప్రాణాలు అంటాము). భ్రూమధ్యమున రెండు దళముల పద్మము శివ శక్తుల కలయికకు ప్రథమ సోపానము మహాపథం లో ఆఖరి మజిలీ, ఆ తరువాత ప్రయాణం ఆకాశగమనం. సహస్రారం చెరుకోవటానికి కావలసిన శక్తి ఇక్కడే సాధించాలి.

ఆదినాదం మహాదేవం

నాదరూపం జ్ఞానప్రదం

వేదంవంద్యం భస్మధారిం

వందేగురు సదాశివం.

-రామచంద్రరాజు కలిదిండి




# GORAKSH SAMHITHA SLOKA-14&15

**Chaturdalam swaadaadaram, swadistanancha shatdalam!**
**Nabhou dasha dala padhmam, soorya sankhyaa dhalam hrudihi!!**
**Kante swath shodashadhalam, broomadhye dwidhlam thadhaa!**
**Sahasradhala maakhyaatam bramharandre mahapathe!!**

Lotus of four petals on the base, six petals on the swadistana, ten petals on Navel, twelve on heart centre, sixteen in the throat, two petals between the eyebrows and thousand petals above the Bramha randra in the Great Path.

Four legs indicate stability, the first lotus is the base to do Dharma without deviation. The six petal lotus is to lead life balancing in the six seasons, deviated, we fell prey to the six foes (kama, krodha, lobha, moha, mada & mathsarya) which leads us to our doom. Agni tathwa, which spreads in all ten directions is based at the Navel. If in the right direction, clears all kinds of toxins, otherwise danger to our existence. Sun is the progenitor of our Atma. Representing twelve Adithyas (Suns), the heart centre is established with twelve petal lotus. In the throat, the place of akash tatwa, the sixteen petal lotus. The tanmatra for akash is sound, the sixteen vowels are the life force of sound. The two petal lotus at the centre of eyebrows is the first step of the union of Siva and Shakti, which is the last stage (last camp) in the Great Path. After that the journey is in the Space. We have to get the energy to reach the Sahasrara here only.

Adinadam Mahadevam
Nadaroopam Jnana pradam
Veda vandyam Bhasmadaari
Vande guru Sadaasivam

- Ramachandra Raju Kalidindi